ప్రజాశక్తి
బుధవారం 24 ఏప్రిల్ 2024
8 పేజీలు



తిరుపతి

చిత్తూరు

ఒకే కుటుంబం నుంచి

ఎన్నికల బరిలో ముగ్గురు

ఇద్దరు అసెంబ్లీ, ఒకరు పార్లమెంట్‌కు పోటీ

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: సార్వత్రిక, సాధారణ ఎన్నికల్లో చిత్తూరు జిల్లాలో ఒకే కుటుంబం నుంచి ముగ్గురు పోటీ చేస్తున్నారు. ఒకరు రాష్ట్రంలో కీలకమైన మంత్రిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు నుంచి అసెంబ్లీకి తొమ్మిదోసారి పోటీ చేస్తున్నారు. ఆయన చిన్న తమ్ముడు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి తంబళ్లపల్లి నుంచి రెండోసారి అసెంబ్లీకి పోటీకి దిగారు. ఇక పెద్దిరెడ్డి కుమారుడు వెంకట మిథున్ రెడ్డి మూడోసారి రాజంపేట పార్లమెంట్‌కు వైసిపి ఎంపి అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.

పెద్దిరెడ్డి కుటుంబంది చిత్తూరు జిల్లా సదుం మండలం ఎర్రాతివారిపల్లి గ్రామం. పెద్దిరెడ్డి పీలేరు, పుంగనూరు నుంచి అసెంబ్లీ స్థానానికి తొమ్మిది సార్లు పోటీ చేసి గెలిచారు. 1972లో పీలేరు నుంచి జనతా పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తరువాత 1985 నుంచి తిరుగులేని మెజార్టీతో 8సార్లు గెలిచారు. 2024లో పుంగనూరు నుంచి 9వ సారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు. 2009లో పుంగనూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి సమీప టిడిపి అభ్యర్థి వెంకట రమణ రాజుపై 43,356 ఓట్ల మెజార్టీ, అదే వెంకట రమణరాజుపై 2014లో 72,856 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2019లో అనీషా రెడ్డిపై 63, 876ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య క్యాబినేట్‌లో మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం జగన్ క్యాబినేట్‌లో రాష్ట్రంలోనే కీలక మంత్రిగా వ్యవహరించారు. గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీ రాజ్, అటవీశాఖ, విద్యుత్ శాఖా మంత్రిగా పనిచేశారు.

2019లో పెద్దిరెడ్డి తమ్ముడు ద్వారకనాథరెడ్డి తంబళ్లపల్లి నియోజకవర్గానికి రాజకీయ వలసవెళ్లి టిడిపి అభ్యర్థి శంకర్‌యాదవ్‌పై తొలి విజయం సాధించారు. 2024లో ఆదే నియోజకవర్గం నుంచి రెండోసారి టిడిపి అభ్యర్థి జయచంద్రారెడ్డిపై పోటీ చేస్తున్నారు. ఇక పెద్దిరెడ్డి కుమారుడు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి రాజంపేట నుంచి పార్లమెంట్‌కు 2014లో పోటీ చేసి సత్యప్రభపై గెలుపొందారు. 2019లో దగ్గుబాటి పురందరేశ్వరి బిజెపి నుంచి పోటీ చేయగా ఆమెపై రెండోసారి గెలుపు సాధించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో మూడోసారి కూటమి అభ్యర్థి బిజెపి నుంచి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డిపై పోటీకి దిగారు. ఒకే కుటుంబం నుంచి ముగ్గరు వ్యక్తులు ప్రత్యక్ష రాజకీయాల్లో రాణిస్తుండటం గమనార్హం.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి

పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

ఆ కామాంధుడు.. మాకొద్దు..!

సైన్స్ టీచర్‌ను తొలగించాలని విద్యార్థుల ధర్నా

పాఠశాల ఆవరణలో ధర్నా చేస్తున్న విద్యార్థులు, గ్రామస్తులు

ప్రజాశక్తి- సత్యవేడు : తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబేడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్న కామాంధుడు ఫిజికల్ సైన్స్ టీచర్ మాకొద్దంటూ మంగళవారం స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కమిటీ మాజీచైర్మన్ సురేష్, ఆనందయ్య మాట్లాడుతూ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ టీచర్‌గా శ్యాముల్ జాన్ పనిచేస్తున్నారని, ఇక్కడ టీచరుగా బాధ్యతలు స్వీకరించిన తొలిరోజు నుంచి బాలికల పట్ల శ్యాముల్ జాన్ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. 2019లో బాలికల పట్ల శ్యాముల్‌జాన్ ప్రవర్తనపై సంబంధిత ప్రధానోపాధ్యాయులకు గ్రామయువకులు కొందరు మౌఖికంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై అప్పట్లోనే టీచర్ల సమావేశం నిర్వహించి హెచ్‌ఎం సంబంధిత టీచర్‌కు హెచ్చరికలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇంత జరిగినా సదరు టీచర్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. ఈ క్రమంలో ప్రస్తుత విద్యాసంవత్సరం హాస్టల్‌లో ఉంటున్న ఓ విద్యార్థి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకు పాల్పడినట్టు బయటపడడంతో సంబంధిత హాస్టల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చినబాబుకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దష్టి తీసుకెళ్లడంతో గత ఏడాది సెప్టెంబర్‌లో

2లో

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయం వెనుకవైపు గల వసంతోత్సవ మండపంలో గత మూడురోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన సాలకట్ల వసంతోత్సవాలు మంగళవారం కన్నులపండుగగా ముగిశాయి. తొలిరోజు, రెండవరోజు శ్రీ మలయప్ప స్వామివారు తన ఉభయదేవేరులతో కలిసి వసంతోత్సవంలో పాల్గొనగా చివరిరోజున శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పతో బాటుగా శ్రీ సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామివారు, శ్రీరుక్మిణీ సమేత శ్రీకష్ణస్వామివారు వసంతోత్సవ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆద్యంతం నేత్రపర్వంగా సాగింది. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఒకే వేదికపై సమస్త మూలవరులను దర్శించిన భక్తులు తన్మయత్వంతో పులకించారు. అదేవిధంగా ప్రతినెలా పౌర్ణమినాడు తిరుమలలో నిర్వహించే గరుడుసేవను టీటీడీ రద్దు చేసింది.కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, ఈవో ఏవి ధర్మా రెడ్డి దంపతులు, జేఈఓ గౌతమి, సిపిఆర్వో డాక్టర్ టి.రవి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

ఇండియా కూటమి

విస్తృత ప్రచారం

ప్రజాశక్తి- తిరుపతి సిటి

ఇండియా కూటమి సిపిఐ అభ్యర్థి పి.మురళి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఎస్టీవి నగర్, న్యూ ఇందిరానగర్, ఎయిర్ బైపాస్ రోడ్డు ప్రాంతాలలో ఇంటింటి ప్రచారాన్ని, సిపిఐ సీనియర్ నేత బి.తులసేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర నేత, సీపిఐ సీనియర్ నాయకులు, తులసేంద్ర మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు లాభసాటిగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ

2లో

(మొదటి పేజీ తరువాయి)

ఆ కామాంధుడు.. మాకొద్దు...!

సదరు టీచర్‌ను సస్పెండ్ వేటు పడ్డట్టు గుర్తు చేశారు. తిరిగి 2024 జనవరిలో సస్పెన్స్ రద్దుచేసి ఇక్కడే మళ్ళీ పోస్టింగ్ ఇస్తూ డిప్యూటేషన్‌పై సత్యవేడు బాలుర ఉన్నత పాఠశాలకు పంపడం జరిగిందని, అయితే విద్యాసంవత్సరం పూర్తి కావస్తున్న నేపథ్యంలో మళ్లీ డిప్యుటేషన్ ఉత్తర్వులు రద్దు కావడంతో మంగళవారం మదనంబేడు జడ్పీ ఉన్నత పాఠశాలకు శ్యామూల్ రావడం జరిగిందన్నారు. బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్ శ్యాముల్ జాన్ రాకను జీవించుకోలేక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కోపదక్తులై పాఠశాల ప్రాంగణంలో బైఠాయించి ఆందోళనకు దిగారు. దీంతో పాఠశాల హెచ్‌ఎం చినబాబు గ్రామస్తులను పిలిపించుకొని సమస్యను ఆరా చేశారు. ఈ విషయాన్ని ఫోన్ ద్వారా పుత్తూరు ఉపవిద్యాశాఖ అధికారి దష్టికి తీసుకెళ్లారు. అనంతరం బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న టీచర్ మాకొద్దంటూ గ్రామస్తులు పలువురు పాఠశాల హెచ్‌ఎంకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాము, రవి, సుధాకర్, రాజేష్, మోహన్, పరంధాం,విద్యార్థులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి విస్తృత ప్రచారం

కారుచౌకగా అమ్మి వేయడం బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలు చేయడం జరిగిందని అలాంటి బీజేపీని దేశం నుండి తరిమి కొట్టాలన్నారు. దేశంలో కాంగ్రెస్ నాయకత్వంలో 26 రాజకీయ పార్టీలు కలిసి ఇండియా కూటమిని ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ సిపిఐ, సిపిఎం ఆమ్‌ఆద్మీ విసికె పార్టీలు కలిసి తిరుపతిలో సీపీఐ పార్టీ అభ్యర్థిని నిలబెట్టడం జరిగిందని అందరం కలిసి మురళిని గెలిపించుకోవడం ద్వారా తిరుపతి అభివద్ధి చెందుతుందని పేర్కొన్నారు. సిపిఐ అభ్యర్థి పి.మురళి మాట్లాడుతూ వైసిపి పాలనలో మురికివాడల పరిస్థితి కడు దయనీయంగా వుందని, దానికి నిదర్శనం ఎస్టీవి నగర్, న్యూ ఇందిరా నగర్ వాసులకు కనీస వసతులు కల్పించక పోవడమేనన్నారు. నేటికీ ఇరుకైన రోడ్లు, అస్తవ్యస్తంగా పారిశుధ్యం, తాగునీటి సరఫరా వుందని తెలిపారు. లైబ్రరీ సెస్ కడుతున్నా లైబ్రరీలు మూసివేయడం కార్పొరేషన్ నిర్లక్ష్యమన్నారు. తిరుపతి ఎంఎల్‌ఏగా గెలిపిస్తే నగర సమగ్రాభివద్ధికి కషి చేస్తానని పేర్కొన్నారు. మునిసిపల్ కార్మికులకు ఇంటి స్థలాలు, పక్కా ఇండ్లు నిర్మాణానికి కషి చేస్తానని తెలిపారు. రాష్ట్రం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అలాగే రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వంతో మిలాకత్ అయిన తెలుగుదేశం జనసేన పార్టీల కూటమిని చిత్తుచిత్తుగా ఓడించవలసిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి.జనార్ధన్, నగరి కార్యదర్శి విశ్వనాథ్, సిపిఎం నగర్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఎఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు, చంద్రశేఖర్ రెడ్డి, రాధాకష్ణ, సిపిఎం నాయకులు మాధవకష్ణ, వేణుగోపాల్, బుజ్జి, వాసు, వెంకటేష్, సిపిఐ నాయకులు బండి చలపతి, ఎన్‌డి రవి, శ్రీరాములు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ జాతర ప్రారంభం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తిలో వెలసిన ముత్యాలమ్మ జాతర మంగళవారం ప్రారంభమైంది. ఈ జాతర మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. మొదటి రోజున ఉదయం 8 గంటలకు కలశపూజ, అంబలి నైవేద్యం, 9 గంటలకు గెరిగి కలశ ఉత్సవం, గ్రామ పొంగళ్లు... మధ్యాహ్నం 2 గంటలకు మైలు ముగ్గు, సాయంత్రం 4 గంటలకు శేష పాన్పు ముగ్గు, ఆ తరువాత కొలుపు, గంగ పెట్టె ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. జాతర సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

జిల్లాలో భారీ ఉష్ణోగ్రతలు నమోదు

బాబోయ్.. ఎండలు...

ఈ ఏడాది మార్చి మొదటి వారం నుంచి జిల్లా వ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. జిల్లా కేంద్రమైన చిత్తూరులో గురు, శుక్రవారాల్లో 43, 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇదే తరహాలో జిల్లాలోని మండలాల్లో కూడా భారీ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఉదయం పది గంటల నుంచే జనం ఇంటి నుండీ బయటకు వచ్చేందుకు భయపడే పరిస్థితి. ఏటా మే నెలతో నమోదయ్యే భారీ ఉష్ణోగ్రతలు మార్చి మొదటి వారం నుండీ నమోదు కావడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు.

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

ఇక దినసరి కూలీలు, ఉపాధి కూలీల పరిస్థితి అయితే వర్ణణాతీతం. మండుటెండల్లో పొట్టకూటి కోసం పనులు చేయాల్సి వస్తోంది. మండుతున్న ఎండలు ఎన్నికల ప్రచారంపై కూడా ప్రభావం చూపుతోంది. ఉదయం 11గంటలకు ప్రచారాలను ముగించుకొని సాయంత్రం 4గంటల నుంచి తిరిగి ప్రారంభిస్తున్నారు. తీవ్రమైన వేడిలో తిరగడం వల్ల వడదెబ్బకు తగిలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

శరీరంలో నీటి శాతం తగ్గితే వడదెబ్బ..

వడదెబ్బ అంటే ఎండ తీవ్రత వలన శరీర ఉష్ణోగ్రత కూడా పెరిగి 104 నుంచి 105 డిగ్రీలతో మెదడులోని ఉష్ణోగ్రతను నియంత్రించే హైపోతాలమస్ గ్రంధి తన పని చేయకుండా ఉండిపోవడంతో ఎక్కువగా వడదెబ్బకు గురైతుంటారు. ఇది ప్రమాదకరం ప్రాణాంతకం. కనుక ఎండలోఎక్కువ తిరగకుండా చల్లని వాతావరణంలో ఉంటూ ఎక్కువ నీరు, కొబ్బరి నీరు, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకుంటూ ఉదయం, సాయంత్రం వ్యవసాయ పనులు చేసుకుంటూ జాగ్రత్తలు తీసుకోవాలి.

చిన్నపిల్లలు, గర్భవతులపై తీవ్రప్రభావం

వడదెబ్బకు ఎక్కువగా చిన్నపిల్లలు, గర్భవతులు, బాలింతలు, నవజాత శిశువులు, వద్ధులు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు, రైతులు, కార్మికులు, రోడ్డు పనివారు, భవన నిర్మాణ పనులు చేసేవారు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలి.

వడదెబ్బ లక్షణాలు..

తలనొప్పి, తల తిరగడం, చెమట పట్టకపోవడం, తడి ఆరిపోవడం, కండరాలు పట్టుకుపోవటం, వాంతులు, వికారం, తీవ్రమైన అలసట, గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస తీసుకోలేకపోవడం, కళ్ళు తిరిగి కింద పడటం, మూర్ఛ, మూత్రం ఒక్కొక్క బొట్టు రావటం.

పైలక్షణాలు ఉన్నవారు చల్లని నీరు, ఓఆర్ఎస్ ద్రావణం తాగుతూ దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 వాహనం ద్వారా వెళ్లి చికిత్స చేయించుకోవాలని తెలిపారు.

తీసుకోవల్సిన జాగ్రత్తలు

వేడికి తప్పనిసరిగా గొడుగు కానీ తలకు రుమాలు, టోపీ వాడాలి. ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం తరచూ తాగాలి. తెల్లటి నూలు బట్టలు వేసుకోవాలి.

చేయకూడనివి..

వేడి పదార్థాలు, పానీయాలు తీసుకోరాదు. మసాలాలు మాంసాహారం తక్కువగా తీసుకోవాలి. నలుపు రంగు దుస్తులు మందంగా ఉండే దుస్తులు ధరించరాదు. శారీరక శ్రమ 10 పైన 4 గంటల లోపల చేయరాదు. ఎండలో నెత్తిన రుమాలు టోపీ, గొడుగు లేకుండా వెళ్ళరాదు. పై జాగ్రత్తగా పాటించాలి.

ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు, వడగాల్పులు అధికంగా ఉన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ఏఎన్ఎం ఆశ కార్యకర్తలు ఓఆర్ఎస్ కార్నర్లు తప్పకుండా మెయింటైన్ చేయాలి. ఓఆర్ఎస్ అవసరమైన వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ పాఠశాలలు చిత్తూరు డిఎంహెచ్ఓ కార్యాలయం నుండీ ఉచితంగా పొందవచ్చు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్టి వైద్యఆరోగ్యశాఖ సూచనలు పాటించడం వల్ల వడదెబ్బకు గురికాకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు.

- డాక్టర్ రవిరాజు, ఇన్‌చార్జి డిఎంఅండ్‌హెచ్ఓ

సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు

అన్ని చర్యలు చేపడుతున్నాం : కలెక్టర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో జిల్లాలో సజావుగా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, అవసరం మేరకు వీడియోగ్రఫీ, మైక్రో అబ్జర్వవర్ ఏర్పాటుతో, తగినంత కేంద్ర బలగాలు మోహరింపుతోపాటు రాష్ట్ర పోలీస్ ఏర్పాటు తదితర అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్, ఎస్పీ కష్ణకాంత్ పటేల్‌తో కలిసి ఈఆర్ఓలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్, నిషాంత్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, అదనపు ఎస్పీ వెంకట్రావు తదితర పోలీస్ రెవెన్యూ సంబంధింత అధికారులతో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో 90శాతానికి మించి ఓటింగ్ పోలైన పోలింగ్ కేంద్రాలు, గత ఎన్నికలలో శాంతిభద్రతల సంఘటనలు చోటుచేసుకున్న పోలింగ్ కేంద్రాలను తదితర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పరిగణనలోకి తీసుకొని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన వాటిలో సంబంధిత సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, ఆర్డీవోలు సమన్వయంతో వాస్తవిక పరిస్థితులను అధ్యయనం చేసి గుర్తించిన క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో, స్థానాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ రోజున రూట్ సెక్టార్ అధికారులతో సంబంధిత పోలీసు అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని, అవసరం మేరకు వీడియోగ్రఫీ ఏర్పాటు, కేంద్ర పోలీస్ బలగాలు మోహరింపు వాటితోపాటు రాష్ట్ర పోలీసు బలగాలు స్కేల్ మేరకు ఏర్పాటు ఉండాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు ఇప్పటికే నాలుగు కంపెనీల కేంద్ర బలగాలు జిల్లాకు చేరుకున్నాయని, మరిన్ని బలగాలు జిల్లాకు రానున్నాయని నిష్పాక్షిక ప్రశాంత ఓటింగ్ నిర్వహణకు నిబంధనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

టీడీపీలోకి మాజీ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ వైఎస్ ఛైర్‌పర్సన్ అబీదా... ఆమె భర్త, మాజీ కో-ఆప్షన్ సభ్యులు నజీర్ సుమారు 500 మంది అనుచరులతో మంగళవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయానికి కృషిచేయాలని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ, తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్, కోలా ఆనంద్, విజయ కుమార్, రాంబాబు నాయుడు, దశరథాచారి, బీజేప్రసాద్, షాకీర్ అలీ తదితరులు పాల్గొన్నారు. కాగా టీడీపీలో మాజీ కౌన్సిలరు మహబూబ్ బాషా కూడా చేరారు.

ఆరణి సద్గునుడు ఎలా అయ్యాడు : అజయ్ కుమార్

ప్రజాశక్తి- తిరుపతి(మంగళం): చిత్తూరు ఎమ్మెల్యేగా భూఅక్రమాలకు పాల్పడ్డారని రాసిన పచ్చ పత్రికలు నేడు ఆయన గొప్ప వ్యక్తిగా కీర్తిస్తూ రాతలు రాస్తున్నారని, పార్టీ మారినంత మాత్రాన ఆరణి శ్రీనివాసులు సద్గునుడు ఎలా అయ్యారో చెప్పాలని తిరుపతి జిల్లా వైయస్సార్సీపి యువజన విభాగం అధ్యక్షులు ఆరే.అజయ్ కుమార్ ప్రశ్నించారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును ఏటీఎం కార్డులా వాడుకున్నారని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విమర్శలు చేశారని, భూమన కరుణాకర్ రెడ్డిపై విమర్శలు చేసే భానుప్రకాశ్ రెడ్డి లాంటి వ్యక్తులకు ఈ విషయాలు గుర్తుకు రాలేదా అన్నారు. చిత్తూరులో తపాలా శాఖ ఉద్యోగి స్థలం కాజేసి వార్తల్లోకి ఎక్కిన ఆరణి ఎలా మంచి వ్యక్తిగా కనిపిస్తున్నాడో కూటమి పార్టీల నాయకులు చెప్పాలన్నారు. పసుపులేటి సురేష్, కార్తీక్, రాజ్ కుమార్, రాంబాబు పాల్గొన్నారు.

ఆ వార్తలు అవాస్తవం : బొమ్మగుంట రవి

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): తాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నానని ఓ పచ్చపత్రికలో వార్తలు రాశారని, ఇది పూర్తిగా అవాస్తవమని వైయస్సార్ అభిమాని బొమ్మగుంట రవి స్పష్టం చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోని ఊపిరి ఉన్నంతవరకు కొనసాగుతానని అన్నారు. తనను సంప్రదించకుండా ఇటువంటి అవాస్తవాలను పత్రికల్లో ప్రచురిస్తే సహించబోనని హెచ్చరించారు. మంచి రేపుటేషన్ కలిగిన పత్రికలు వాస్తవాలు తెలుసుకొని ప్రచారం చేయాలని సూచించారు. తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్ కట్టా గోపి యాదవ్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

చంద్రగిరిలో దొంగలు హల్‌చల్..

ఒకే రాత్రి మూడిళ్లలో చోరీ

పజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): చంద్రగిరి పట్టణంలో సోమవారం రాత్రి దొంగలు హల్ చల్ చేస్తూ వరుసగా మూడిళ్లలో చోరీకి పాల్పడ్డారు. చంద్రగిరి పాతపేట ముకుంద వీధిలోని యారాసి నర్మద తన ఇంటికి తాళాలు వేసుకుని పక్క వీధిలో ఉన్న తన తండ్రి ఇంటిలో రాత్రి బస చేసింది. ఉదయం లేచి తన ఇంటికి వచ్చి చూడగా తలుపు తీసి బీరువాలు తెరిచి అందులో ఉంచిన సుమారు 143 గ్రాముల బంగారు ఆభరణాలు, మూడు కిలోల వెండి వస్తువులను దొంగలు దొంగలించుకుని వెళ్లారని కనుక్కుంది. పక్క పక్కనే ఉంటున్న ఎం. పుణ్యవతి మిద్దెపై నిద్రిస్తుండగా దొంగలు తాళాలు పగలగొట్టి ఆ ఇంటిలో ఉన్న కొద్దిపాటి బంగారు, నగదును దోచుకెళ్లినట్లు బాధితురాలు తెలిపింది. పుణ్యవతి ఇంటికి ఎదురుగా ఉంటున్న విజయ ఇంటిలోకి చొరబడిన దొంగలు సుమారు కిలో బరువు గల రెండు దీప స్తంభాలు అపహరించుకు వెళ్లారని బాధితురాలు తెలిపింది. ఎస్సై అనిత, వేలిముద్ర నిపుణులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. యారాసి నర్మదా సోదరుడు గిరిధర్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీరువా పగులగొట్టి బంగారు నగలు తీసుకెళ్లిన దృశ్యం

బంగారం అపహరణ

ప్రజాశక్తి -రామచంద్రాపురం: టిటిడి విశ్రాంత ఉద్యోగి ఇంట్లో బంగారం అపహరణకు గురైన సంఘటన సోమవారం అర్ధరాత్రి మండలంలో చోటు చేసుకుంది. రామచంద్రాపురం మండలంలోని సి రామాపురం పంచాయతీకి చెందిన బ్రేవ్లీ హిల్స్ విల్లా సముదాయం ప్లాట్ నెంబర్ 69లో 470 గ్రాముల బంగారాన్ని దొంగ అపహరించుకుని వెళ్లాడు. చంద్రగిరి డిఎస్పి శరత్ రాజ్ కుమార్ కథనం మేరకు.. టిటిడి విశ్రాంత ఉద్యోగి లూథర్ నివసిస్తున్న ప్లాట్ నెంబర్ 69లో సోమవారం అర్ధరాత్రి దొంగ ప్లాట్‌లోకి చొరబడి ఈ దొంగతనానికి పాల్పడ్డారని తెలిపారు. మంగళవారం బాధితుడు లూథర్ కుమారుడు రాబర్ట్ సందీప్ ఇచ్చిన సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. దొంగతనం తీరును, దొంగ వేలి ముద్రల సేకరణ కోసం క్లూస్ టీంలు పరిశీలించాయి. స్థానిక ఎస్ఐ చిరంజీవికి రాబర్ట్ సందీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన వారిలో చంద్రగిరి సీఐ రామయ్య, సిబ్బంది సుధాకర్ రెడ్డి, త్యాగరాజులు, ఎస్‌బి హెడ్ కానిస్టేబుల్ మదనమోహన్ ఉన్నారు.

వడ దెబ్బకు మహిళ మృతి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడ దెబ్బకు మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. పుత్తూరు రూరల్ మండలం పరమేశ్వ మంగళం దళితవాడకు చెందిన ఎం కృష్ణమ్మ (55) మంగళవారం ఆవులు మేత కోసం పొలాల టంస్త్రుంయఱ తీసుకెళ్లింది. ఎండ తీవ్రతకు సొమ్మసిల్లి కింద పడిపోయింది. స్థానికులు గమనించి వెంటనే వారి బంధువులకు తెలపడంతో వారు నగరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. మృతిరాలి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆరణి నామినేషన్‌కు టిడిపి నాయకుల మద్దతు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు నామినేషన్ ఘట్టానికి టిడిపి నాయకులు కరణం హిమ్మత్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు ర్యాలీలో పాల్గొని మద్దతు పలికారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి నియోజక వర్గం నుండి ఆరణి శ్రీనివాసులు అత్యధిక మెజారిటీతో గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ర్యాలీలో నాయకులు సత్తు మధుసూదన్ యాదవ్, మహేష్ రాయల్, సతీష్, దిలీప్, బాబ్జీ, విజయ్, రూపుకుమార్, మహేష్, చందు, రాజేష్, గని, మహేష్, పాల్గొన్నారు.

అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థికి బహుమతి

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బండారుపల్లిలో పదవ తరగతి విద్యార్థి మండల స్థాయిలో ప్రథమ స్థానం, జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపినందు కు ఏర్పేడు మండల విద్యాశాఖ అధికారి 2 దయాకర్ బండారుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని జననిని 600 మార్కులకు (592) అభినందిం చారు. బండారుపల్లి ఉన్నత పాఠశాల లో 26 మందికి 25 మంది ఉత్తీర్ణులయ్యారని, వారిలో టి వెంకటమ్మ 584మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. 11 మంది 500కు పైగా మార్కులు సాధించారు. ఉత్తీర్ణులైన అందరికీ పాఠశాల తరపున అభినందనలు తెలిపారు. క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉన్నత చదువులు చదివి ఇంకా బాగా కష్టపడి ఎదగాలని ఉన్నత మార్కులు పొందిన విద్యార్థులందరూ ఉన్నతంగా చదవాలని ఈ ఫలితానికి కారణమైన తల్లిదండ్రులను అభినం దించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యా యులు నిర్మల్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినిని అభినందిస్తున్న ఎంఈవో2

మేరిగ మురళి నామినేషన్‌కు జనం..

ప్రజాశక్తి -కోట : గూడూరులో జరిగిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ నామినేషన్ కార్యక్రమానికి మంగళవారం కోట మండలం కేశవరం గ్రామ పంచాయతీ నుండి సుమారు 150 మంది కార్యకర్తలు, అభిమానులు హాజరు అయ్యారు. వైసీపీ నాయకులు అందరూ కొండుగుంట గ్రామంలో కలిసి గూడూరు కు వెళ్లారని కేశవరం సర్పంచ్ భర్త వైసీపీ సీనియర్ నాయకులు శ్రీరామ్ గురుస్వామి, చిట్టేడు మాజీ సొసైటీ చైర్మన్ ఉలవకాయల ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి బయలుదేరిన కేశవరం సర్పంచ్, సచివాలయ కన్వీనర్ శ్రీ రామ్ గురుస్వామి, చిట్టేడు సొసైటీ మాజీ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్ ఉలవకాయల ప్రసాద్, ఉపసర్పంచ్ ముమ్మడి సుబ్బయ్య,మాజీ సొసైటీ డైరెక్ట్ ముమ్మడి శ్రీనివాసులు సీనియర్ వైసీపీ నాయకులు విగ్రహాల రఘురామయ్య,ఇరగరాజు నాగేశ్వర్ రావు,ఉల్లిపాల మురళి, కొలుకులూరు నాగరాజు,మల్లి చెంచయ్య, మల్లి శ్రీను, కసుమూరు రమణయ్య,కసుమూరు బాలయ్య, వంగిపూరి వెంకటకృష్ణ, గజ్జల సుబ్బారావు, వంగపూరి వెంకటయ్య, కసుమూరు భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం అందిస్తున్న దాతలు

విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : స్విమ్మింగ్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినికి దాత మంగళవారం ఆర్థిక సాయం అందించారు. గూడూరు పట్టణంలోని డి ఆర్ డబ్ల్యు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న వాలయానందపురానికి చెందిన దాసరి స్రవంతి మార్చిలో తిరుపతి రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలలో పాల్గొని గెలుపొంది జాతీయ స్థాయికి ఎంపికైంది. గూడూరు పేరును జాతీయ స్థాయిలో నిలబెట్టిన స్రవంతిని ప్రోత్సహించేందుకు ఎల్లసిరి గోపాల్ రెడ్డి , రామ్మోహన్ రావు స్రవంతిని సన్మానించి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీకంటి రామ్మోహన్ రావు మాట్లాడుతూ గూడూరుకు చెందిన స్రవంతి స్విమ్మింగ్ లో జాతీయ స్థాయిలో గెలుపొంది ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ నామినేషన్

ప్రజాశక్తి -బుచ్చి నాయుడు కండ్రిగ: సత్యవేడు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నూకతోటి రాజేష్ నాయకులతో కలసి మంగళవారం నామినేషన్ దాఖలు వేశారు. నామినేషన్ కు మండల పార్టీ అధ్యక్షులు విద్యానాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీల నుండి భారీగా వాహనాల్లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, సత్యవేడు చేరుకున్నారు. 169 ఎస్సీ నియోజక వర్గానికి సంబంధించి సత్యవేడు యంఆర్ఓ కార్యాలయంలో నూకతోటి పెద్దాయన సమక్షంలో వైసీపీ తరపున నామినేషన్ చేశారు. నామినేషన్ వేసిన అనంతరం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ మీడియాతో మాట్లాడు తూ సత్యవేడు నియోజకవర్గాన్ని పెద్దాయన పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జననేత జగనన్న అశీసులతో ఎంపీ అభ్యర్థి గురుమూర్తి సహాయ సహకా రాలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏడు మండలాల నుంచి వేలాదిమంది పార్టీ అభిమానులు స్వతంత్రంగా నామినేషన్ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ర్యాలీకి హాజరయ్యారు. ఈ కార్యక్రమం విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తేలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ర్యాలీగా సాగుతున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్

రేపు పులివర్తి నాని నామినేషన్: టిడిపి

ప్రజాశక్తి -రామచంద్రాపురం: సార్వత్రిక ఎన్నికలలో చంద్రగిరి శాసనసభ నియోజకవర్గం నుంచి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) నామినేషన్ ఈ నెల 25వ తేదీ తిరుపతి ఎం ఆర్ పల్లి రోడ్డు లోని ఆర్డీవో కార్యాలయం వద్ద ఉదయం 11 గంటలకు దాఖలు చేస్తారని ఈ కార్యక్రమానికి అందరూ తరలి రావాలని మండల టిడిపి అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ నామినేషన్ సందర్భంగా వేదాంతపురం బైపాస్ రోడ్డు నుండి అన్నమయ్య సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని టిడిపి కూటమి నాయకులు భారీ సంఖ్యలో హాజరై నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కే నరసింహారెడ్డి, ఈతమాకుల ఉమాపతి నాయుడు, కే గిరిధర్ రెడ్డి, రామిరెడ్డి, టి చిరంజీవి రెడ్డి, కే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

వెంకటగిరి పురపాలక సంఘము

ఆర్.ఓ.సి.నెం.522/2015/ఎ1

పురపాలక సంఘ కార్యాలయము

తేది:22-04-2024

బహిరంగ వేలము ప్రకటన

వెంకటగిరి పురపాలక సంఘమునకు సంబంధించిన చేపల చెరువులను 2024-25 సంవత్సరమునకు వేలము పాటలను నిర్వహించవలసియున్నది. వెంకటగిరి పురపాలక సంఘ పరిధిలో 1) అమ్మవారిపేట చేపల చెరువు 2) కుమ్మరగుంట చేపల చెరువు 3) చెవిరెడ్డిపల్లి చేపల చెరువు 4) ధర్మాపురం చేపల చెరువు 5) పెరియవరం మరియు మరాటపల్లి చెరువు 6) పోలిశెట్టి గుంట చేపల చెరువు 7) మనులాలపేట చేపల చెరువులలో చేపలు పట్టుకొను హక్కునకు వేలము పాట తేది. 29.04.2024 ఉదయం 11.00 గంటలకు వెంకటగిరి పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ పలము నిర్వహించబడును. సదరు వేలం పాటలో పాల్గొను పాటదారులు రూ.5000/- లు చొప్పున ధరావత్తు చెల్లించి వేలముపాటలో పాల్గొనవలెను. ఇతర వివరములు కార్యాలయ పనివేళలలో తెలుసుకొనవచ్చును.

గమనిక: యస్.టి మత్స్యకారులకు బహిరంగ వేలం పాట నుండి మినహాయింపు కలదు మరియు మద్దతు ధరకు తీసుకొనుటకు అంగీకరించినచో వారికి మంజూరు చేయబడును.

కమిషనరు
వెంకటగిరి పురపాలక సంఘం

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కదిరి

O.S.NO:665/2022

Between:

పుట్టపర్తి అన్నపూర్ణ W/o వి.మురళీకృష్ణ D/o శంకర నారాయణ, D.No:2-73,1st రోడ్డు 4th క్రాస్, అనంతపురం, అనంతపురం జిల్లా. ...వాది

మరియు

పుట్టపర్తి రంగనాయకమ్మ మరియు ఇతరులు...ప్రతివాదులు

To,

D2:పుట్టపర్తి మల్లేశ్వరి W/o రమణప్ప, సింగలగుంట, తిరుపతి, బాలాజీ జిల్లా.

రెండవ ప్రతివాదికి దావా సమను

పై దావాలో పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం 21/06/2024 వ తేదికి వాయిదా వేసినారు. కావున మీరు 21/06/2024 వ తేదిన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. అట్లు హాజరు కాని పక్షములో పై దావాను మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:21/06/2024
స్థలం:కదిరి

ఎ.పి.సిద్ధార్థ సాయి కుమార్ రెడ్డి,B.A., L.L.B,
వాదితరుపు వకీలు, కదిరి.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కదిరి

I.A.NO:958/2022 in O.S.NO:665/2022

Between:

పుట్టపర్తి అన్నపూర్ణ W/o వి.మురళీకృష్ణ D/o శంకర నారాయణ, D.No:2-73,1st రోడ్డు 4th క్రాస్, అనంతపురం, అనంతపురం జిల్లా. ...పిటీషనర్-వాది

మరియు

పుట్టపర్తి రంగనాయకమ్మ మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్-ప్రతివాదులు

To,

R2:పుట్టపర్తి మల్లేశ్వరి W/o రమణప్ప, సింగలగుంట, తిరుపతి, బాలాజీ జిల్లా.

రెండవ రెస్పాండెంట్‌కు నోటీసు

పై అర్జీలో పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం 21/06/2024 వ తేదికి వాయిదా వేసినారు. కావున మీరు 21/06/2024 వ తేదిన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. అట్లు హాజరు కాని పక్షములో పై అర్జీని మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:21/06/2024
స్థలం:కదిరి

ఎ.పి.సిద్ధార్థ సాయి కుమార్ రెడ్డి,B.A., L.L.B,
పిటీషనర్ తరుపు వకీలు, కదిరి.

సార్వత్రిక రణభేరి

వరాల జల్లులు



అధికార, ప్రతిపక్షం పోటాపోటీ హామీలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా కొద్ది అధికార ప్రతిపక్ష పార్టీ నుండీ పోటీ చేస్తున్న ప్రధాన అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకొనేలా వరాల జల్లు కురిపిస్తూ ఓటర్లను ఆకట్టుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ప్రత్యేక జిల్లాగా 35 మండలాలతో ఏర్పడిన జిల్లా కేంద్రమైన చిత్తూరుకు ఒక్క యూనివర్శిటీ లేకపోవడం ప్రధాన సమస్యగా తెరమీదకు తీసుకొస్తున్నారు. మరోవైపు ఉపాధి కోసం నిరుద్యోగ యవత చెన్నై, బెంగుళూరు వైపు పరుగులు తీయాల్సి వస్తోంది.. ఉన్న ఫ్యాక్టరీలు మూతపడ్డం... కొత్త ఫ్యాక్టరీలు రాక జిల్లాలో నిరుద్యోగ యువత సంఖ్య ఏటా పెరుగుతోంది.

తాగునీటి సమస్య చిత్తూరు నగర వాసులను వెంటాడుతోంది. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలో ప్రజలు అనేక సమస్యలతో సతమమౌతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలను వైసిపి, తెలుగుదేశం ప్రతిష్టాత్మకం తీసుకోవడంతో ఓటర్లను ఆకట్టుకొనేలా అధికారంలోకి వస్తే సమస్యలన్నీ తీర్చాస్తామంటూ అరచేతిలో వైకుంఠం చూపించేలా హామీలు కురిపిస్తూ ఓటర్లను ఆకట్టుకొనే ప్రయత్నం చేస్తున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల నుండీ పోటీస్తున్న అభ్యర్థులు జిల్లా కేంద్రంలో యూనివర్శిటీ ఏర్పాటుపై బహిరంగ హామీలిస్తున్నాయి.

చెన్నై, బెంగుళూరు జాతీయ కారిడార్ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాలు కల్పిస్తామంటున్నాయి. మరో వైపు సహకార విజయ డెయిరీ స్థానంలో అమూల్‌ను తీసుకొచ్చిన జగన్ ప్రభుత్వం విజయ సహకార డెయిరీ ఆస్తులు అమూల్‌కు కట్టబెట్టి ఏడాది కావస్తున్నా..... అమూల్ డెయిరీ నిర్మాణ పనులు ఏమాత్రం ముందుకు సాగడం లేదు. అమూల్ డెయిరీలో 3 వేల మందికి పైగా ఉద్యోగాలోస్తాయని ఎదురు చూస్తున్నా నిరుద్యోగుల ఆశాలు ఆవిరైపోతున్నాయి. ఇక సహకార షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం కళగానే మిగిలింది. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన న్యాటిన్ ఫ్యాక్టరీ దీనస్థితిలో తుప్పుపట్టిన యంత్ర సామగ్రితో దర్శనం ఇస్తోంది.

ఐదేళ్ళకోమారు వచ్చే ఎన్నికల సందర్భంగా అరచేతిలో వైకుతం చూపించడం పరిపాటిగా మారిపోయింది. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మృతి తరువాత ముఖ్యమంత్రి అయిన నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి జిల్లా వాసులే కావడం విశేషం. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పాలన, 14 సంవత్సరాలు చంద్రబాబు నాయుడు పాలన, ఐదేళ్ళ జగన్ పాలన జనం చూశారు. మరో అవకాశం సంక్షేమ పథకాలకు పట్టం కట్టాలంటూ వైసిపి, రాష్ట్రం వెనకబడి పోయిందంటూ సూపర్ సిక్స్ పథకాలతో తెలుగుదేశం, బిజేపి, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలతో ముందుకు వచ్చింది. అధికార, ప్రతిపక్ష తెలుగుదేశం బిజేపి తొత్తులంటూ ఇండియా కూటమి కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ ప్రజాసమస్యలే అజెండా రాష్ట్రాన్ని కాపాడుకుందామంటూ 2024 ఎన్నికల్లో జనం ముందుకు వచ్చాయి.

ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో మూడు కూటములు జనం ముందుకు వచ్చాయి. తెలుగుదేశం, వైఎస్ఆర్ బిజేపికి మద్దతు పలికే పార్టీలే.... కాంగ్రెస్, కమ్యూనిస్టులు దేశంలో రాజ్యాంగ విలువలు కాపాడుకోవడం, ప్రజాస్వామ్య రక్షణ కోసం మతత్వ బిజేపిని నిలువరించేలా ఓటర్ల ముందుకు వస్తున్నాయి.

ఏడు స్థానాల్లోనూ గెలుస్తాం

- వైసీపీకి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధం
- మీడియాతో టీడీపీ చిత్తూరు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో చిత్తూరు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులే గెలుస్తారని ఈ పార్టీ ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి థామస్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా దగ్గుమళ్ళ ప్రసాదరావు మీడియాతో మాట్లాడారు. వైసిపి విధానాలపై విసిగెత్తిన ప్రజలు, చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. గత వారం రోజులుగా కుప్పం, పలమనేరు, జీడి నెల్లూరు నియోజకవర్గాలలో టిడిపి అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమానికి తరలి వచ్చిన జన సందోహమే దీనికి నిలవెత్తు నిదర్శనం అన్నారు. మార్పు కోరుకుంటున్న ప్రజలు.. జగన్ సర్కార్‌కి చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అధికారులు నిశ్పక్షపాతంగా విధులు నిర్వహించాలని కోరారు.

మీడియాతో మాట్లాడుతున్న ప్రసాదరావు

బీఫారం అందుకున్న అమరనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-గంగవరం: టీడీపీ పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి మంగళవారం టీడీపీ అధినేత చంద్రబాబు చేతుల మీదుగా బీ ఫారం అందుకున్నారు. సోమవారం నామినేషన్ వేసిన అమరనాథ్‌రెడ్డి విజయనగరం జిల్లా పర్యటనలో ఉన్న చంద్రబాబును మంగళవారం కలిసి నామినేషన్ పత్రాన్ని అందుకున్నారు.

'మెకానిక్‌ల సమస్యలు పరిష్కరిస్తాం..'

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరంలోని ద్విచక్ర వాహన మెకానిక్‌ల సమస్యలను పరిష్కరిస్తామని మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, కాజురు బాలజీలు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం నగరంలోని గిరింపేటలో ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో చిత్తూరు నగరంలోని ద్విచక్ర వాహన మెకానిక్‌లతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనం మెకానిక్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను సంఘం అధ్యక్షుడు పురుషోత్తం, ప్రదాన కార్యదర్శి జాకీర్, ఉపాధ్యక్షుడు రవిలు తమ సమస్యల్ని ప్రస్తావించారు. తమకు ఇంటి స్థలాలు ఇవ్వడంతో పాటు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. దుకాణాలు ఏర్పాటుకు తగిన స్థలాన్ని మున్సిపల్ పరిదిలో అందజేయాలని విజ్ఞప్తి చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే మెకానిక్‌ల సమస్యలు పరిష్కరించి, అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం నేతలు గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబులని ఘనంగా సత్కరించి, తాము టీడీపీకి మద్దతు ప్రకటించి నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గురజాల మహదేవ్ సందీప్, జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, మినిలారి ఒనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరనాథ్, సంఘం నేతలు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: మైనారిటీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత ఎన్డీయే కూటమికే దక్కుతుందని, రాష్ట్రపతి పదవిలో అబ్దుల్ కలాంను కూర్చోబెట్టింది టిడిపి అదినేత అప్పటి కూటమి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడని మాజీ ఎమ్మెల్యే ఎన్ పి వేంకటేశ్వర చౌదరి, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు చెప్పారు. ఈ మేరకు సోమవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ముస్లీం మైనారిటీ మోర్చా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్నప్పుడు మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేశారని, మైనారిటీ వర్గాలు కూటమికి దగ్గర అవ్వడాన్ని వైసిపి నేతలు జీర్ణించుకోలేక ప్రలోభాలకు తెర లేపారని, మత కల్లోలాలు సృష్టించాలని వైసిపి నేతలు రెచ్చగొడుతున్నారని, ఈ ప్రలోభాలకు లొంగకుండా మైనారిటీలు కూటమి అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని కోరారు.

సీపీఎం నెల్లూరు సిటీ అభ్యర్థి

నామినేషన్‌కు తరలిన నాయకులు

ప్రజాశక్తి-గూడూరు టౌన్: నెల్లూరు సిటి సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా కామ్రేడ్ మూలం రమేష్ మంగళవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా గూడూరు సిపిఎం పార్టీ నాయకులు నామినేషన్ ర్యాలీలో పాల్గొనేందుకు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిపిఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ పేదలకు బలహీన వర్గాలకు అండగా ఉండే పార్టీ సిపిఎం అని పేర్కొన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మూలం రమేష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య, పట్టణ కార్యదర్శి సురేష్, కేవీపీఎస్ నాయకులు అడపాల ప్రసాద్, చంద్రయ్య, ముత్యలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది రోజుకు ఎండ వేడిమితో పాటు ప్రచారాల వేడి తీవ్రరూపం దాల్చుతోంది. ప్రచారాలతో పాటు నామినేషన్లకు అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్టు పోటాపోటీగా హంగు ఆర్భాటాలతో దాఖలు చేస్తున్నారు. దీంతో పూల అమ్మకందారులకు, టపాసులు దారులకు, దుకాణదారులకు మంచి ఆదాయం చేకూరుతోంది. డప్పు వాయిద్య కళాకారులకు చేతినిండా పని దొరుకుతోంది. అభ్యర్థులు చేస్తున్న ప్రచారాలు చిన్నపాటి వ్యాపారులకు భలే మంచి బేరాన్ని ఇస్తున్నాయి.

పండగో..

- ఎన్నికల వేళ.. భలే మంచి గిరాకీ
- ఉపాధినిస్తున్న ప్రచారాలు..
- పూలు, టపాసులు, దుకాణదారులకు ఆదాయం
- వాయిద్యదారులకు చేతినిండా పని

ప్రజాశక్తి-పూతలపట్టు: ఎన్నికల సమయం కావడంతో ఓటర్లను ఆకర్షించేందుకు ఆయా పార్టీల నాయకులు ఆ రోజు వారి గ్రామాల్లోకి వస్తున్నారంటే అందుకు తగ్గట్టుగా ప్రచార ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రచారానికి గ్రామంలో వస్తున్న సమయంలో అభ్యర్థులపై పూలవర్షం కురిపిస్తున్నారు. ప్రచారం ముగించుకొని వెళ్లేంత వరకు పూలపై నడిపిస్తున్నారు. ఇందుకోసం పెద్ద ఎత్తున పూలను కొనుగోలు చేస్తున్నారు. కొందరు నాయకులు అయితే ఏకంగా పూల తోటలను కొనుగోలు చేసుకుంటున్నారు. భారీ గజమాలలను క్రేన్ల సహాయంతో అభ్యర్థికి వేస్తూ వారి అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఇక భాజా భజంత్రీల వారికి కూడా చేతినిండా పని లభిస్తోంది. డీజే సౌండ్‌లతో పాటు డ్రమ్స్ వాయిద్యాలను తప్పనిసరిగా ప్రచారాల్లో ఉపయోగిస్తున్నారు. జన సమీకరణాల కోసం ఆటోలు ఇతర వాహనాలను ఉపయోగిస్తుండడంతో వాహనదారులకు గిరాకీ పెరిగింది. అభ్యర్థులు కూడా వారి కాన్వాయ్ కోసం ఇన్నోవా, స్కార్పియో వంటి వాహనాలను అద్దెకు తీసుకుంటున్నారు, నాయకుని వద్ద తమ బలాన్ని నిరూపించుకునేందుకు గ్రామ వార్డు నాయకులు పెద్ద ఎత్తున బల ప్రదర్శనలు చేస్తున్నారు.

నామినేషన్ల సమయంలో మరింత జోరు..

నామినేషన్ల సమయంలో వేరువేరు పార్టీ నాయకులు వారి బలాబలాలను ప్రదర్శించడం కోసం ఆర్భాటం చేస్తున్నారు. బల ప్రదర్శనలో భాగంగా కిలోమీటర్ల దూరం ర్యాలీ నిర్వహిస్తున్నారు. దీంతో టపాకాయల వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. నామినేషన్‌కు వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున వస్తున్న ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎండ వేడిమికి తట్టుకోలేక శీతల పానీయాలపై మొగ్గుచూపుతున్నారు. అభ్యర్థుల నామినేషన్ సమయంలో దుకాణదారులు వేలల్లో ఆదాయం గడిసన్నారు. దీంతో దుకాణదారులు ముందస్తుగా ఏ రోజు ఎవరి నామినేషన్ ఉందని తెలుసుకొని తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. నిత్యం నామినేషన్లు ఉంటే బాగుండునని భావిస్తున్నారు.

జగన్‌కు పరాభవం తప్పదు

- ప్రాంతాలవారీగా ప్రజల్లో మార్పు వచ్చింది
- పులివర్తి నానికి మంచి మెజారిటీ ఖాయం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్రంలో జరిగే ఈ సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఘోర పరాభవం కాక తప్పదని ఎంపీ రఘురామకృష్ణమరాజు అన్నారు. మంగళవారం తిరుపతిరూరల్ పరిధిలోని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలవడానికి అక్రమ మార్గాలను జగన్ అనుసరించడం జరుగుతుందని, విజయవాడ సింగ్ నగర్ గులకరాయి ఘటనను కోడికత్తి సంఘటనను నమ్మినంత ప్రజలు ఈ సంఘటనను నమ్మడం లేదన్నారు. ప్రాంతాలవారీగా ప్రజల్లో మార్పు మొదలైందని, గోదావరి జిల్లాల్లో సీఎం సిద్ధం యాత్రలకు ప్రజాదరణ కరువై బయటి నుంచి వ్యక్తులను తీసుకొచ్చే పరిస్థితులు ఎక్కువగా కనిపించాయన్నారు. జగన్ దుర్మార్గుడని, తనపై రాజ ద్రోహం కేసు మోపి చివరకు నన్ను చంపించడానికి కుట్రపన్నారన్నారు. ఒక ఎంపీ చనిపోతే తీవ్రమైన కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆలోచించిన పోలీసులు చచ్చేంతగా కొట్టి వదిలేశారని ఆరోపించారు. రాష్ట్రంలో గాడి తప్పిన అన్ని వ్యవస్థలను వ్యవస్థీకృతం చేయడానికి చంద్రబాబు పాలన అవసరం అన్నారు. రాష్ట్రంలో జగన్ విమోచనానికి పొత్తులతో చంద్రబాబు ఈ వయసులో కూడా శ్రమిస్తున్నాడన్నారు. జగన్‌కు సహకరించి కీలకమైన అధికారులు వారి బాధ్యతల నుండి మరో రెండు రోజుల్లో ఈసీ ఆదేశాలతో తప్పుకోబోతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజల్లో మళ్లీ తానే అధికారంలోకి వస్తున్నారని సంకేతాలు పంపడానికి టైమ్స్ నౌ అని మ్యాగజైన్‌కు ఏడాదికి ఎనిమిదిన్నర కోటి రూపాయలు చెల్లించి తనకు అనుకూలంగా సర్వే రిపోర్ట్‌లు తెప్పించి ప్రచారం చేస్తున్నారన్నారు. రాయలసీమ ప్రాంతంలో కూడా ప్రజల్లో మార్పు వచ్చిందని ఇక్కడ కూటమి అభ్యర్థులకు అనుకూలత ఏర్పడిందన్నారు. జగన్ సోదరి, వివేకా కూతురు ప్రజలకు స్పష్టంగా తమ అన్న గురించి వివరిస్తూ ప్రచారాలు చేస్తున్నారని, దీంతో ఘోర పరాజయం జగన్ చవిచూడక తప్పదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తిరుపతి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, జేబీ శ్రీనివాసులు, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ రఘురామకృష్ణంరాజు

టీడీపీని గెలిపించండి: సుధీర్‌రెడ్డి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి వెలగపల్లె వరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 23, 25,26వ వార్డుల పరిధిలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర, దేశ అభివృద్ధి ఎన్డీయే కూటమికి ప్రజలు అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేత కోలా ఆనంద్, టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, మాజీ కౌన్సిలర్లు దుర్గా, మునికృష్ణ, గురప్పశెట్టి, కిట్టు, వినయ్, యస్వంత్, దినేష్, హరిబాబు, అశోక్, వజ్రం కిషోర్, సాయి, వంశీ, కమల్, మోహన్, బీజే ప్రసాద్, బాలాజీ, ముని, జనసేన నాయకులు కొట్టె సాయి, మహేష్, కుమార్, చక్రధర్, బీజేపీ నేతలు కంద్రిగ ఉమ, ఢిల్లీబాబు, సుబ్రహ్మణ్యం రెడ్డి, అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి మద్దతుగా ప్రజలు: అధిమూలం

ప్రజాశక్తి-పిచ్చాటూరు: టీడీపీకి మద్దతుగా ప్రజలు నిలుస్తున్నారని సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం అన్నారు. మంగళవారం పిచ్చాటూరు మండలంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంపీపీ మధుబాల, పద్మనాభం రాజు, పార్టీ అధ్యక్షుడు తిరుమల రెడ్డి, మాజీ మార్కెటింగ్ అధ్యక్షుడు ఇలంగోవన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కీలపూడి, నీరువాయి పంచాయితీ ప్రజలతో మమేకం అవుతూ ఇంటింటికీ వెళ్లి సైకిల్‌కి ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్‌సీవీ నాయుడు, కోలా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సై అంటే.. సై అంటూ..

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రధాన పార్టీలతో పాటుగా స్వతంత్ర, ఇతర పార్టీ అభ్యర్థులు జోరుగా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. మంగళవారం ఐదవ రోజు తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అభ్యర్థులు నామినేషన్లు వేశారు.

ఐదవ రోజు చిత్తూరు జిల్లాలో 24 నామినేషన్‌లు దాఖలైయ్యాయి..

ప్రజాశక్తి-యంత్రాం: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో 5వ రోజు మంగళవారం 24 నామినేషన్ల దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

చిత్తూరు పార్లమెంటుకు..
ఇ.రమేష్: ఆల్ ఇండియా మహిళా ఎంపవర్మెంట్ పార్టీ
ఎం.జగపతి: ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ
జయకర్: స్వతంత్ర్య అభ్యర్థి
ఆర్.భూలక్ష్మి: పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా

అసెంబ్లీ నియోజకవర్గాలు

పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గం
వి.సురేష్: బహుజన సమాజ్ పార్టీ

నగరి అసెంబ్లీ నియోజకవర్గం
అరవ చిట్టిబాబు: నీతి నిజాయతి పార్టీ
రాకేష్ రెడ్డి: ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ
ఉప్పు రవికుమార్: పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా
గాలి భాను ప్రకాష్: తెలుగు దేశం పార్టీ

గంగాధర నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గం
డి.రమేష్ బాబు: ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ
వి.మునస్వామి థామస్: తెలుగు దేశం పార్టీ
పి.గుణశేఖర్: సమాజ్ వాది పార్టీ

చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం
ఎం.సి. విజయనంద రెడ్డి: వైఎస్ఆర్‌సీపీ

పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గం
కె.సంతోష్ కుమార్: విడుదలై చిరుతైగల్ కక్షి పార్టీ
ఎం.వి.విజయ్ భాస్కర్: స్వతంత్ర అభ్యర్థి

పలమనేరు అసెంబ్లీ నియోజకవర్గం
ఏ.సుబ్రహ్మణ్యం: స్వతంత్ర అభ్యర్థి
ఆర్.శోభ: బహుజన సమాజ్ పార్టీ
ఎన్.పావని: వై.యస్.ఆర్.సి.పి

కుప్పం అసెంబ్లీ నియోజకవర్గం
కె.ఆర్.జే.భరత్: వై.యస్.ఆర్‌సిపి
గణేష్: బహుజన సమాజ్ పార్టీ
నీలమ్మ: స్వతంత్ర అభ్యర్థి
ఎన్.నాగరాజు: స్వతంత్ర అభ్యర్థి

తిరుపతి జిల్లాలో ఐదవ రోజు 32 నామినేషన్ల దాఖలైయ్యాయి..

ప్రజాశక్తి-యంత్రాంగం: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఐదవ రోజు 32నామినేషన్లు అందాయని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తిరుపతి పార్లమెంటు స్థానానికి..
విజయ్ కుమార్: లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ
బి.భరణి బసు: అంబేడ్కర్ నేషనల్ కాంగ్రెస్
సి.డేవిడ్: ఇండియన్ బిలీవర్స్ పార్టీ
అక్కిలిగుంట మధు: జై హిందూస్థాన్ పార్టీ
కట్టమంచి ప్రభాకర్: ఇండిపెండెంట్

గూడూరు నియోజకవర్గం
కార్ల రమేష్ బాబు: ఇండియన్ బిలీవర్స్ పార్టీ
మేరిగ మురళీధర్: యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ
అన్నెం మల్లికార్జున్: బహుజన సమాజ్ పార్టీ
గొర్రిపాటి వెంకటేశ్వర్లు: జై భారత్ నేషనల్ పార్టీ
తాటిపర్తి బాబ: ఇండిపెండెంట్

సూళ్ళూరుపేట నియోజకవర్గం
నెలవల జగదీష్: ఇండిపెండెంట్
హరి కృష్ణ: ఇండియన్ నేషనల్ కాంగ్రెస్

చంద్రగిరి నియోజకవర్గం
సి.శ్రీ చరణ్: ఇండిపెండెంట్
వెంకటమని ప్రసాద్ పులివర్తి: తెలుగు దేశం పార్టీ
పత్తి పుత్తూరు విశ్వనాథ రెడ్డి: నవ భారత నిర్మాణ సేవ పార్టీ
ఎం.నీలకంట: జై హిందూస్థాన్ పార్టీ
ఎం.ప్రభాకర్: ఇండిపెండెంట్
ఎల్.ప్రసాద్: జాతీయ చేతి వృత్తుల ఇక్య వేదిక పార్టీ
సంజయ్ కుమార్: ఇండిపెండెంట్

తిరుపతి నియోజకవర్గం
షేక్ మహమ్మద్ గౌస్: ఇండిపెండెంట్
ఆర్.జ్యోతి: ఇండిపెండెంట్
విశ్వనాథ్ బుడ్డోళ్ళ: ఇండిపెండెంట్
రంగూన్ శంకర్: ఇండిపెండెంట్
ఆరాణి శ్రీనివాసులు: జనసేన పార్టీ
ఎ.సత్యవతి: జనసేన పార్టీ
ఊటుకూరు సుబ్రమణ్యం: ఇండిపెండెంట్
అక్కిపల్లి కృష్ణవేణి యాదవ్: భారత చైతన్య యువజన పార్టీ

శ్రీకాళహస్తి నియోజకవర్గం
పి.రాజేష్ నాయుడు: ఇండియన్ నేషనల్ కాంగ్రెస్
ఎం.నాగరాజు: ఇండిపెండెంట్
బి.శ్రీ పవిత్ర: యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ

సత్యవేడు నియోజకవర్గం
నూకతోటి రాజేష్: యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ
విజయ్ కుమార్: లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ

ఆరని శ్రీనివాసులు

మేరిగ మురళీధర్



థామస్

నూకతోటి రాజేష్

పిహెచ్‌సికి ఎల్‌ఈడి లైట్లు వితరణ

పిహెచ్‌సికి ఎల్‌ఈడి లైట్లు వితరణ చేస్తున్న దాత

ప్రజాశక్తి -దొరవారి సత్రం: దొరవారి సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసర మైన ఎల్‌ఈడి లైట్లను ఉద్యోగి మంగళవారం వితరణ చేశారు. ఏకొల్లు గ్రామానికి చెందిన యాగాని ఆది ముని కుమారుడు యోగానంద్ బాబు రైల్వే శాఖలో (ఐఆర్‌ఎస్‌ఇ) డిప్యూటీ చీఫ్ ఇంజనీరుగా పనిచేస్తున్నాడు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రాత్రివేళ రోగులకు ప్రాంగణంలో సరైన విద్యుత్ దీపాలు లేకపోవడం, సమస్యను ఆయన దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి అవసరమైన ఎల్‌ఈడి దీపాలను మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యాధికారికి వారి తండ్రి ఆదిముని, అన్న మునిశేఖర్ బాబులు అందించి వారి దాతృత్వం చాటు కున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ సంపూర్ణమ్మ, పిహెచ్‌ఎన్ ప్రావతి, హెల్త్ సూపర్‌వైజర్ గోపి కిరణ్, మైథిలి, పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునికి ఘన సన్మానం

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పురుషోత్తంను సన్మానిస్తున్న బలిజ సంఘం నాయకులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక కోర్టులో న్యాయ వాదుల సంఘం అధ్య క్షు లుగా ఎన్నికైన ప్రముఖ న్యాయవాది కె పురుషోత్తం కు బలిజ సంఘం నాయకులు అభినందనలు తెలిపి ఘనంగా సన్మా నించారు. పుత్తూరు కోర్టు న్యాయ వాది, పుత్తూరు ఎన్జీవో కాలనీలో వుంటున్న కె పురుషోత్తం న్యాయ వాదుల బార్ అసోసి యేషన్ అధ్యక్షులుగా ఎంపిక కావ డం శుభ పరిణామని వారి సేవలు గుర్తించి న్యాయ వాదు లందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు పురుషోత్తంను పుత్తూ రు బలిజ సంఘం నాయకుల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు పి గోపి రాయల్, పుత్తూరు మండల బలిజ సంఘం అధ్యక్షులు పి శివయ్య, గౌరవ అధ్యక్షులు కొట్టే రాజేంద్ర, నాయకులు జి కృష్ణయ్య, కృష్ణ, బిల్డింగ్ కాంట్రాక్టర్ జి గోపాల్ మేస్త్రి పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ శంకరయ్య

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి: ఎంపిడిఓ

ప్రజాశక్తి -కోట : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసు కోవాలని కోట ఎంపిడి ఓ శంకరయ్య పేర్కొన్నా రు. మంగళవారం కోట మండలంలోని మద్దాలి పంచాయతీ 191 పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. మద్దాలి కండ్రిగల ప్రజలతో ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. గ్రామాల్లో ఓటు హక్కును సద్విని యోగం చేసుకునేలా గ్రామస్తులను చైతన్యవంతం చేశారు.

టిడిపిలో చేరుతున్న వైసిపి యువకులు

వైసిపికి బిగ్ షాక్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాలపేట మండలంలో భారీ షాక్ తగిలింది. వైసీపీ నుండి 50 కుటుంబాలు, ఆది ఆంధ్రవాడ నుండి 10 కుటుంబాలు టిడిపిలో చేరారు. వీరికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన నగరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరినందుకు శుభాకాంక్షలు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కోరారు.

భానుప్రకాష్ పేరుతో రెండో నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ తరపున పుత్తూరు మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య బలపరుస్తూ మంగళవారం నగరి తహశీల్దారు కార్యాలయంలో ఎన్నికల అధికారికి రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు రూరల్ టిడిపి అధ్యక్షుడు డి రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఎ బాలాజీ, అడ్వకేట్ డి శేషాచలం పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా 'ఎస్‌వియూ క్యాంపస్ స్కూల్' పది ఫలితాలు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ అనుబంధం ఎస్వీయూ క్యాంపస్ స్కూలు విద్యార్థులు పదవ తరగతిలో 96.2 శాతం ఉత్తీర్ణత సాధించి అత్యుత్తమ ఫలితాలతో రాష్ట్ర ఉత్తీర్ణత శాతాన్ని అధిగమించారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా మంచి ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, క్యాంపస్ స్కూల్ హెడ్ ఐ షకీన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య వి శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. 2023-24 విద్యా సంవత్సరంలో 80 మంది పరీక్షలు రాయగా, 66 మంది మొదటి శ్రేణి, ఆరుగురు ద్వితీయ శ్రేణి, ఐదుగురు తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. యం జీవన 574 మార్కుల తో స్కూల్ టాపర్‌గా నిలిచిందని, 500 మార్కుల పైగా 21 మంది విద్యార్థులు సాధించడం ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న నేదురుమల్లి రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి -వెంకటగిరి: నిజాయతీపరుడు, వెంకటగిరి అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపుదామని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం ఆమె వెంకటగిరి నియోజకవర్గం డక్కిలి మండలం వెలికల్లు గ్రామంలో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. తండ్రి, మాజీ సీఎం నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి స్ఫూర్తితో రామ్ కుమార్ రెడ్డి పేదల జీవితాల్లో వెలుగు నింపాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారన్నారు. నిజాయతీపరులు, నిబద్ధత కలిగిన వ్యక్తులకు ఓటర్లు అండగా నిలవాలని కోరారు. అసెంబ్లీలో వెంకటగిరి రైతాంగం వాణిని వినిపించి, డక్కిలి మండలం లోని అల్తూరుపాడు రిజర్వాయర్ ప్రాముఖ్యతను సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వివరించి ఇప్పటికే నిధుల కేటాయింపుకు మార్గం సుగమం చేశారని, రామ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తే రిజర్వాయర్ పనులు పూర్తి చేయించి ఈ ప్రాంత రైతాంగం తో పాటు వెంకటగిరి డక్కిలి బాలయ్యపల్లి శ్రీకాళహస్తి ప్రాంతాల రైతులను ఆదుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకుడు కలిమెలి రాంప్రసాద్ రెడ్డి, నాయకులు పి జగన్మోహన్ రెడ్డి , సి శ్రీనివాసులు రెడ్డి, మధు రెడ్డి, ఎం లక్ష్మీనారాయణ రెడ్డి, వేణు నాయుడు, జి శ్రీనివాసులు, రవీందర్ రెడ్డి, కే వేణుగోపాల్, జానకి రామయ్య, మీరయ్య పాల్గొన్నారు.

టిడిపి ప్రచారం

ప్రజాశక్తి -దొరవారిసత్రం : ఈ ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీని గెలిపించు కుందామని మండల తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు గుత్తి గుంట ప్రమీల, రవీంద్ర నాయుడుకమ్మ కండ్రిక గ్రామంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఇంటి ఇంటికి వెళ్లి పార్టీ అమలు చేయనున్న ఆరు గ్యారెంటీ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి ఓటర్లను అభ్యర్థించారు. మన గ్రామంలో అభివృద్ధి పనులు కావాలన్నా, మనం అభివృద్ధి చెందాలన్నా డాక్టర్ నెలవలవిజయశ్రీని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోగుత్తి గుంట రవీంద్రనాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తల ప్రచారంలో పాల్గొన్నారు.

టిడిపి నుండి వైసిపిలో చేరిన నాయకులు

టిడిపి నుండి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి -రామచంద్రాపురం : తుమ్మలగుంట ఎమ్మెల్యే నివాసం వద్ద తుడా ఛైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో రామచంద్రాపురం మండలం.. కొత్త వేపకుప్పం పంచాయతీ పరిధిలోని 10 కుటుంబాలు మంగళవారం వైసిపి కండువాలు కప్పుకున్నాయి. వైసీపీ పాలన పట్ల ఎంతో నమ్మకంతో పార్టీలో చేరిన వారికి అండగా ఉంటానంటూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హామీ ఇచ్చారు. టిడిపి నుంచి వైసిపిలో చేరిన వారిలో నాగేశ్వర్ రెడ్డి, సాంబశివ రెడ్డి, రాజా రెడ్డి, నరేష్, శంకరయ్య, రామకృష్ణ రెడ్డి, చంద్రారెడ్డి, దాము రెడ్డి, దేవరాజులు రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హిమల్ రెడ్డి, చరణ్ , కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

'పది'లో దేరంగుల బృహతి ప్రతిభ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనంలోని విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నిర్వాహకులైన దేరంగుల శ్రీధర్, శోభ దంపతుల కుమార్తె దేరంగుల బృహతి విశేష ప్రతిభ కనబరిచింది. బృహతి 600కు 567 మార్కులు సాధించి విశ్వభారతి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. బృహతి తెలుగులో 99. హిందీ 96, ఇంగ్లీషు 98, గణితం 100, సైన్సు 96, సోషియల్ 99 వంతున మార్కులు సాధించింది. బృహతిని ఆమె తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లతో పాటు పలువురు అభినందించారు. కాగా విశ్వభారతి పాఠశాల విద్యార్థులు వి.తేజేష్ 567, ఎం.వెంకటేష్ 563, ఈ. లిఖిత ప్రియ 560మార్కులు సాధించారు. వీరిని కూడా పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు అభినందించారు.

పది ఫలితాల్లో స్ప్రింగ్ డేల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తిరుపతి-కరకంబాడి మార్గంలోని స్ప్రింగ్ డేల్ పబ్లిక్ స్కూల్ 100 శాతం ఉత్తీర్ణతతో పాస్యయారని పాఠశాల అధినేత కె ఎస్ వాసు తెలిపారు. స్ప్రింగ్ డేల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని కె.చరిత 594 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గానే కాకుండా రాష్ట్ర స్థాయిలో ఐదవ స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు. 591 మార్కులతో ఆర్.పార్థు రెండవ స్థానం, 590 మార్కులతో బి.యశ్వంత్ రెడ్డి మూడవ స్థానంలో నిలిచారన్నారు. 82 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 82 మంది పాస్యయారని, 580 మార్కులకు పైగా 13 మంది, 550 మార్కులకు పైగా 41 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఈ సందర్భంగా అభినందన కార్యక్రమాన్ని నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అందరినీ అభినందించామన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె ఆర్ అనురాధ గోపాల్, హెచ్‌ఎం ప్రమీల కృష్ణన్, ఏవో చంద్రశేఖర్, పిఆర్వో సాంబశివరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులను అభినందిస్తున్న స్ప్రిం

టిడిపి అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి - కోట : గూడూరు నియోజకవర్గం నుండి టీడీపీ తరపున పోటీ చేస్తున్న పాశం సునీల్ కుమార్ ని గెలిపించాలని కోట టీడీపీ నాయకులు ప్రజలను కోరుతున్నారు.ఈ సందర్భంగా మంగళవారం కోట మండలంలోని ఆకుతోట వీధి లో ఉన్న ప్రతి కుటుంబాన్ని కలిసి టీడీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ పాశం సునీల్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా టీడీపీ తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో టీడీపీ పార్టీ తరపున ఎమ్మెల్యే గా పాశం సునీల్ కుమార్ ని గెలిపించుకునే దిశలో ముమ్మరంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తూపిలి రాధాకృష్ణ రెడ్డి, తీగల సురేష్ బాబు, ఎంపిటిసి షంషుద్దిన్,బాబు,నౌషద్, కూటమి నాయకులు,జనసేన నాయకులు పాల్గొన్నారు.

రేణిగుంట : శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి బొజ్జల రిషితా రెడ్డి కోరారు. రేణిగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని సి బి ఐ డి కాలనీ బాలాజీ నగర్‌లో బొజ్జల రిషిత రెడ్డి ఎన్నికల ప్రచారం ఘనంగా నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సత్వరమే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇస్తూ ఎన్నికల ప్రచారంతో దూసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, నాయకులు నెల్లూరు సుబ్రమణ్యం, అప్పు, మేరీ, శంకరయ్య, దేవళ్ల రవణ, పుష్ప నాదం, దయానందం, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి కూటమి నాయకులు

పది ఫలితాల్లో దినేష్ ప్రతిభ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:

రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తొట్టంబేడు మండలం బోనుపల్లి గ్రామానికి చెందిన అర్ధమాల దినేష్ ప్రతిభ చాటాడు. గ్రామానికి చెందిన గంగరాజు, అంజలి పెద్ద కుమారుడు అర్ధమాల దినేష్ స్థానిక గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతూ విడుదలైన పది ఫలితాల్లో 600గాను 541 మార్కులు పాఠశాల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచాడు. నిరుపేద కుటుంబానికి చెందిన దినేష్ పదిలో ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. తమ కుమారుడిని దేశానికి ఉపయోగపడే గొప్ప ఇంజనీర్ ను చేయాలన్నది తమ లక్ష్యమని దినేష్ తల్లిదండ్రులు తెలిపారు.

'విశ్వం'లో ఘనంగా గ్రాడ్యుయేషన్‌డే

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి జీవ కోనలోని విశ్వం హైస్కూల్లో మంగళవారం యూకేజీ విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం కృష్ణారెడ్డి, విద్యా సంస్థల కరస్పాండెంట్ తులసి విశ్వనాథ్, అకాడమిక్ డైరెక్టర్ ఎన్ విశ్వచందన్ రెడ్డి హాజరై పిల్లలకు ప్రశంసా పత్రాలు అందించి, అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, అలాంటి బాలలకు తొలిమెట్టు అయిన ఈ కిడ్స్ లో మంచి శిక్షణ పై తరగతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రాథమిక విద్య నుంచే విద్యార్థులకు పరిశోధనాత్మక సమాచారం అందిస్తూ వారిలో ఆసక్తి పెంపొందించేందుకు కృషి చేస్తున్న విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ విశ్వ నాథరెడ్డికి అభినందనలు తెలిపారు. తల్లిదండ్రులు సైతం పిల్లలకు వినూత్న అంశాలను తెలుపుతూ వారిలో ఉత్సాహం నింపాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశ్వంస్కూలులో గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న యుకెజి విద్యార్థులు

ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య

- యుటిఎఫ్ మండల అధ్యక్షులు మొగిలేశ్వర

పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో యూటీఎఫ్ మండల అధ్యక్షులు

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని యూటీఎఫ్ బంగారుపాళ్యం మండల అధ్యక్షులు మొగిలీశ్వర అన్నారు. మంగళవారం మండలంలోని జంబువారిపల్లి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. మొదట సరస్వతి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి ఓంకారంలో పూజా కార్యక్రమాలు చేపట్టారు. తర్వాత ఉపాధ్యాయులు మొగిలీశ్వర మాట్లాడుతూ ఐదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 4వ తరగతి విద్యార్థిని విద్యార్థులు వీడ్కోలు ప్రతి పాఠశాలలో జరుగుతుందన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

కష్టపడి పనిచేశా..

వైసీపీలో గుర్తింపు లేదు

- మాజీ కార్పొరేటర్ ఆవేదన

మీడియాతో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: వైసిపి పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం ఎనలేని సేవలు అందించిన తనకు పార్టీ అన్యాయం చేసిందని, చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ కార్పొరేటర్ మార్గాల్ శివకుమార్ అన్నారు. ఆయన ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ.. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న వారికి పార్టీలో గుర్తింపు లేకపోవడం బాధాకరమన్నారు. పార్టీ కోసం తన ఆస్తిని మొత్తం అమ్మేశానని ప్రస్తుతం సొంత ఇల్లు కూడా లేదన్నారు. పార్టీ తనకు తగిన న్యాయం చేయకుంటే మే 1వ తేదీ నుంచి చిత్తూరు నగరంలో భిక్షాటన చేసి బ్రతుకుతానని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం స్పందించి తనకు తగు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

'ఆరోగ్యంపై తగిన జాగ్రత్త వహించాలి'

అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తగిన శ్రద్ధ వహించాలని హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి సూచించారు. మంగళవారం స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సి జాగ్రత్తలు, ఆహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విశ్వనాథయ్య, టీచర్లు ఆశ మబీనా పాల్గొన్నారు.

పౌర్ణమి పూజల్లో వెంకటే గౌడ

ప్రజాశక్తి-గంగవరం: గంగవరం పంచాయతీ శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వేమనపల్లి గ్రామస్తులు పలువురు వెంకటేగౌడ సమక్షంలో వైసీపీలో చేరారు.

వైభవోపేతంగా కాశీ విశ్వేశ్వర స్వామి రథోత్సవం.!

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని అన్నపూర్ణాంబ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి రథోత్సవం నిర్వాహకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో హోమాలు, రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన ఏర్పాటు చేశారు. అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులను వేద పండితులు మంత్రోచ్చారణతో, మంగళ వాయిద్యాల నడుమ రథంపై అధిరోహించారు. తేరుపైన అరటిపండ్లు దవనం వేసి మొక్కులు తీర్చుకొని శివనామ స్మరణలతో మారుమోగించారు. సాయంత్రం ఆలయ మాడవీధుల్లో స్వామివారి రథాన్ని విహరింపజేశారు. స్థానికంగానే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తాదులు విశేషంగా తరలివచ్చి పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు, అన్నదాన వసతి ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఉభయ దారులుగా బ్రాహ్మణ సంఘం, ఆలయ ధర్మకర్త సజ్జల కోదండ రెడ్డి కుటుంబీకులు వ్యవహరించారు.

విద్యార్థికి సన్మానం

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో టి.అంకిత 534 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది. సామాన్య రైతు వెంకటస్వామి కుమార్తె అంకితను మండల ప్రజా పరిషత్ పాఠశాల గంగినాయనిపల్లిలో మంగళవారం గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఎంఈఓ సాయి లీల ఎంఈఓ 2 సుబ్రహ్మణ్యంలు విద్యార్థిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎం లావణ్య, ఎంఈవోలు సాయి లీల, సుబ్రహ్మణ్యం, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

అంజలమ్మకు నివాళి

ప్రజాశక్తి-ఐరాల: టీడీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవ తల్లి అంజలమ్మ మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కలికిరి మురళీమోహన్ ఆమె భౌతికకాయానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు గిరిధర్ బాబు, దొరబాబు చౌదరి, దేవాజీ, చంద్రమౌళి, హరిబాబు, నాగరాజు, మౌనీష్ పాల్గొన్నారు.

నోబుల్ టీచర్స్ అసోసియేషన్ మండల శాఖ ఎన్నిక

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వి.జయప్రకాష్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి సి.రామయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ మండల శాఖ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. వారిలో మండల ప్రధాన కార్యదర్శిగా బాలాజీ, మండల అధ్యక్షులుగా కృష్ణయ్య ఎన్నికయ్యారు.

ప్రగతి నివేదిక పత్రాలు అందజేత

ప్రగతి నివేదిక పత్రాలను చూపుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు విద్యా సంవత్సరం ఆఖరి రోజు మంగళవారం ప్రగతి నివేదిక పత్రాలను ఉపాధ్యాయులు అందజేశారు. విద్యా సంవత్సరం మొత్తం చదివిన విద్యార్థుల చదువులకు గాను నిర్వహించిన పరీక్షలకు సంబంధించి మార్కులతో కూడిన ప్రగతి నివేదిక పత్రాలను అందజేసి వారి తల్లిదండ్రులకు చూపించాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు.

'పెద్దిరెడ్డిని గెలిపించండి'

ఎన్నికల ప్రచారంలో వైసీపీ నాయకులు

ప్రజాశక్తి-సోమల: మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిని ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైసీపీ నాయకులు కోరారు. మంగళవారం ఎంపీపీ ఈశ్వరయ్య, జెడ్పిటిసి అమాస కుసుమ మోహన్, వైస్ ఎంపీపీ ప్రభాకర్, ఎంపీటీసీలు హరినాథ్, సర్వేశ్వరమ్మ, కళ్యాణి, సర్పంచ్లు భాషా మసూద్, వెంకటరమణ, వనజమ్మ, రెడ్డప్ప, భారతి, నాయకులు మెకానిక్ బాషా, వెంకట రమణారెడ్డి, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పల్లెల్లో తిరుగుతూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు.

'ఆర్‌సీవై నామినేషన్ ర్యాలీకి తరలిరండి'

ప్రజాశక్తి-సోమల: భారత యువజన చైతన్య పార్టీ వ్యవస్థాపకులు బోడె రామచంద్ర యాదవ్ బుధవారం నామినేషన్ వేయనున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. మంగళవారం సోమలలో వారు మాట్లాడుతూ బుధవారం నియోజకవర్గ కేంద్రమైన పుంగనూరులో ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయనున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరవ్వాలని కోరారు. ర్యాలీలో పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు నక్క ఈశ్వర్, సురేంద్ర యాదవ్, గణేష్ యాదవ్ తదితరులు పిలుపునిచ్చారు.

మండల స్థాయి టాపర్‌కు అభినందనలు

పవన్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-కోట: కోట బీసీ గురుకుల పాఠశాల విద్యార్థి టి.పవన్ పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో మండల టాపర్‌గా 593 మార్కులు సాధించాడు. మంగళవారం బీసీ గురుకుల పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ నారాయణ, ఉపాధ్యాయుల సమక్షంలో స్థానిక కోట ఎంఈఓ ధారా మస్తానయ్య అభినందనలు తెలిపారు. టి.పవన్‌కు స్వీట్స్ తినిపించారు. అనంతరం బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణరావు మాట్లాడుతూ పవన్ మంచి మార్కులు సాధించడానికి ఉపాధ్యాయుల అందరి సమిష్టి కృషి అని తెలియజేశారు.

వలంటీర్ల రాజీనామా

రాజీనామా పత్రాలను చూపుతున్న వలంటీర్లు

ప్రజాశక్తి-పూతలపట్టు: పూతలపట్టు పంచాయతీ పరిధిలోని 20మంది వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో ప్రసన్న కుమార్‌కి అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షాలు వలంటీర్లపై చేస్తున్న ఆరోపణలతో రాజీనామా చేస్తున్నామన్నారు. ప్రజా శ్రేయస్సు కోరి తాము చేస్తున్న సేవలకు ఉగ్రవాదులుగా పేరు పెట్టడం బాధాకరమన్నారు. రాజకీయాలకతీతంగా తాము చేస్తున్న సేవలను నాయకులు గుర్తించకపోవడం శోచనీయం అన్నారు.

రహదారిపై ఆగిన 108

- ఇంజన్‌లో సమస్య తలెత్తడంతోనేనన్న పైలెట్

ఆగిన 108 వాహనం

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని కొత్తపల్లి పంచాయతీ 49 కొత్తపల్లి దగ్గర చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారిపై మంగళవారం 108 వాహనం ఆగింది. ఇంజన్‌లో సమస్య తలెత్తడంతో ఆగిపోయిందని పైలెట్ తెలిపారు. ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. అత్యవసర సమయంలో ఇలా ఆగిపోతే పరిస్థితి ఏంటని స్థానికులు వాపోయారు. 108వాహనాల్లో ఇబ్బందులు లేకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడ్డారు.

మీ ఓటు.. మా బాధ్యత

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: మేమున్నాం.. రండి నిర్భయంగా ఓటేయండి అంటూ చిత్తూరు నగర పాలక అధికారులు వినూత్నంగా ఓటరు అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందుకు సంబంధించి ప్రత్యేక అవగాహన వీడియోలను రూపొందించారు. ఓటరు చైతన్యం కార్యక్రమాలను విస్తృతం చేశారు. వృద్ధులు వికలాంగుల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్స్ ఏర్పాటు చేస్తున్నారు. తాగునీరు, నీడ, మరుగుదొడ్లు, హెల్ప్ డెస్క్, హెల్ప్ డస్క్ ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరు మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఏఆర్‌వో కమిషనర్ డాక్టర్ జె.అరుణ కోరారు.

కర్ణాటక ఓటర్లకు వేతనంతో కూడిన సెలవు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: కర్ణాటక రాష్ట్రంలో రెండు దశల్లో లోకసభ ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా చిత్తూరు జిల్లాలో వున్న అక్కడి ఓటర్లకు వేతనంతో కూడిన సెలవును మంజూరు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షన్మోహన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 26, మే 7న పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో చిత్తూరు జిల్లా పరిధిలోని దుకాణాలు, సంస్థలు, కర్మాగారాలల్లో పనిచేస్తున్న కర్ణాటక ఓటర్లు ఓటును వినియోగించుకోవాలని సూచించారు. జీతంతో కూడిన సెలవు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ మేరకు సంబంధిత సంస్థలను ఆదేశించారు.

పుస్తకాలకు మించిన స్నేహితుడు లేడు

- తెలుగు సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసినాథం నాయుడు

ప్రజాశక్తి-గంగవరం: ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా మండలంలోని సాయినగర్‌లో ఉన్న కళామందిర్‌లో మంగళవారం 'పుస్తకమే నిజమైన నేస్తం' అన్న అంశంపై సదస్సు నిర్వహించినట్లు తెలుగు సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసినాథం నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి పుస్తకం వంద మంది స్నేహితులతో సమానమని పుస్తకాలకు మించిన స్నేహితుడు లేడని పుస్తకాలు చదవడం వలన వ్యక్తిత్వ వికాసం పెరగడమే కాక విద్యార్థులకు జ్ఞానంతో పాటు మంచి భవిష్యత్తు కూడా ఉంటుందన్నారు. అందుకే తమ కళామందిర్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు లక్షా యాభై వేల పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. వేసవి సెలవుల్లో పిల్లలకు మంచి పుస్తకాలను చదివించడం వలన పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ రకాల పుస్తకాలను సంస్థ కార్యదర్శి పుష్పా అందించినట్లు పేర్కొన్నారు.

పదిలో ప్రసన్న భారతి ప్రతిభ

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రసన్న భారతి ఎడ్యుకేషనల్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో ప్రతిభ చాటారని ఆ స్కూల్ వ్యవస్థాపకులు కె.ఈశ్వరయ్య తెలిపారు. స్థానిక కొర్లగుంట మారుతినగర్‌లోని ఆ స్కూల్ ప్రాంగాణంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ 2024 పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థి ఎం.దివ్యశ్రీ 589/600, సి.రాజరాజేశ్వరి 585, ఎం.పి.పూర్విత 584 మార్కులతో స్కూల్ టాపర్లగా నిలిచారన్నారున. తమ స్కూల్ నుంచి 56 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందులో 24 మంది విద్యార్థులు 550కి పైగా, 41 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

ఎస్ఎస్‌సిలో సెయింట్స్ మార్టిన్ సత్తా

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ఎస్ఎస్‌సి 2024 పరీక్షా ఫలితాల్లో సెయింట్స్ మార్టిన్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో సత్తా చాటారని ఆ స్కూల్ కరస్పాండెంట్ మురళీమోహన్ తెలిపారు. స్థానిక శ్రీనివాసపురంలోని ఆ స్కూల్ ప్రాంగాణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు ఎండి.అర్షద్‌ఖాన్ 589/600, వి.వర్షిణి 569, పి.సుస్మిత 568 మార్కులతో స్కూల్ టాపర్లగా నిలిచారన్నారు. వీరితో పాటు మరో పది మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. వారికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

టెన్త్‌లో 'శ్రీసాయి' విద్యార్థుల జయకేతనం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: పదోవ తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీసాయి స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో జయకేతనం ఎగురవేశారని ఆ స్కూల్ క రస్పండెంట్ ఎం.చంద్రశేఖర్, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ సౌజన్య తెలిపారు. స్థానిక పద్మావతినగర్‌లోని ఆ స్కూల్ ప్రాంగాణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ పదోవ తరగతిలో తమ విద్యార్థి సి.శ్రావన్‌తేజ 574 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచారన్నారు. సి.శ్రావ్య 566, జి.కృష్ణవేణి 549 మార్కులు సాధించారని, 7 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించిన సత్తా చాటారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. వారికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి- తిరుపతి(మంగళం): రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో తిరుపతి నగర పరిధిలోని ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి పాఠశాల కీర్తిని ఇనుముడింప చేశారని ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ డీజీఎం జేవి రమణ, ఏపి స్కూల్స్ జోనల్ ఇన్చార్జి రామ్‌కీ తెలిపారు. అకాడమీకి చెందిన ఇమ్మడిశెట్టి హృతిదేవి 588, పుల్లా రాధాకృష్ణ 582, చల్లా వెన్నెల 580 మార్కులను సాధించి టాపర్లుగా నిలిచారన్నారు. 88మంది విద్యార్థులకు గాను 87 మంది మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారన్నారు. ఇందులో 46మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారన్నారు. తిరుపతి జోనల్ ఇన్చార్జి ఏ. రమేష్, ప్రిన్సిపాల్ ఎం.ఉమాదేవి పాల్గొన్నారు.

సుస్థిర పర్యావరణ సామాజిక నిర్వహణ పద్ధతులపై సదస్సు

ప్రజాశక్తి -వరదయ్యపాలెం: మద్రాస్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్, శ్రీసిటీ సంయుక్తంగా మంగళవారం స్థానిక బిజినెస్ సెంటర్‌లో 'ఈఎస్‌జి, సర్క్యులర్ ఎకానమీ అండ్ డీకార్బనైజేషన్" అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించింది. సుస్థిర పర్యావరణ సామాజిక నిర్వహణ పద్ధతులు, ఆర్థిక సూత్రాలు, పరిశ్రమల కర్బన రహిత ప్రణాళికల గురించి అవగాహన పెంచడమే ఈ సదస్సు లక్ష్యమని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తెలిపారు. శ్రీసిటీలోని పలు పరిశ్రమల ఉన్నతాధికారులు ఇందులో పాల్గొని, నిపుణుల ఉపన్యాసాలను వినడంతో పాటు వారితో పరస్పర చర్చలు జరిపారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కీలక తరుణంలో సుస్థిరత, వినూత్న ఆవిష్కరణలు, జవాబుదారీతనం ప్రధాన సవాళ్లుగా మారాయన్నారు. ఈసదస్సును వినియోగించుకుని పై సవాళ్ళను అధిగమించడానికి సమిష్టిగా కషి చేద్దామని పిలుపునిచ్చారు. ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ సెంటర్ అధికారి శివరంజని సుబ్రమణియన్‌తో సహా పలువురు వక్తలు వారి ప్రసంగంలో ఈఎస్‌జి సూత్రాల ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ సెంటర్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ ఆశా పన్వార్ మాట్లాడుతూ సుస్థిరతను పెంపొందించడంలో సర్క్యులర్ ఎకానమీ మోడల్ ప్రాముఖ్యతను వివరించారు. ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ సెంటర్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ జే మెహతా కర్బన రాహిత్య సూత్రాలతో నికర సున్నా ఉద్గారాల లక్ష్యాన్ని సాదించడానికి పలు సూచనలు చేశారు. ఎంసి సీఐ సెక్రటరీ జనరల్ సరస్వతి మాట్లాడుతూ ఎంసి సీఐ పరిణామక్రమం, సుస్థిరత బాధ్యతాయుతమైన వ్యాపార పద్ధతులను ప్రోత్సహించడంలో సంస్థ సహకార చర్యలను వెల్లడించారు. సదస్సులో శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్, శ్రీసిటీ పర్యావరణ విభాగ అధికారి డాక్టర్ వెంకట్ కూడా పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థుల నామినేషన్లు

ఎద్దుల బండిపై రాకేష్ రెడ్డి నామినేషన్

ఎద్దుల బండిపై ర్యాలీగా వస్తున్న రాకేష్ రెడ్డి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: నగిరి నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పోచారం రాకేష్ రెడ్డి వినూత్నంగా ఎద్దుల బండిపై ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం పుదుపేట నుంచి ర్యాలీగా బయలుదేరిన రాకేష్ రెడ్డి కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులతో కలిసి భారీ ర్యాలీగా వచ్చి ఎమ్మార్వో కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందించారు. అనంతరం రాకేష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ దేశ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. దేశంలో అత్యున్నత మార్పులు రావాలన్నా, పురోగతి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట సిపిఎం జిల్లా నాయకులు ఆర్.వెంకటేష్, పురుషోత్తం, సుబ్రహ్మణ్యం పిళ్లై, భాస్కర్, విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ బాబు, డిఎంకె, విసికె పార్టీల నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బాబు నామినేషన్

గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రమేష్‌బాబు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తమ అనుచరులతో కలిసి గంగాధర నెల్లూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివకు నామినేషన్ పత్రాన్ని అందించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాలకు అభివద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. వ్యవసాయం విద్యావైద్యంకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం అభివద్ధిలో చాలా వెనుకబడి ఉందని, ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివద్ధి చేసి చూపిస్తానని అన్నారు. జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చందు రాణి, ప్రభాకర్ రెడ్డి, ఉమేష్, కన్నన్, పుష్ప రాజు పాల్గొన్నారు.



పంటా శ్రీనివాసులురెడ్డి నామినేషన్

వెంకటగిరి: వెంకటగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పంటా శ్రీనివాసులరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ నియోజకవర్గం నుండి 2019ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. మరోసారి తన భవిష్యత్‌ను పరీక్షించుకోనున్నారు. కాంగ్రెస్ పార్టీతో దేశం సమైఖ్యంగా ఉంటుందన్నారు. రాష్ట్రాలు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. విభజన హమీలన్నీ తాము అధికారంలోకి రాగానే అమలు చేస్తామని తెలియజేశారు.

కాంగ్రెస్ తోనే అభివృద్ధి: డాక్టర్ రాజేష్ నాయుడు

శ్రీకాళహస్తి: కాంగ్రెస్ పార్టీతోనే దేశం, రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యపడుతుందని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు అన్నారు. మంగళవారం ఆయన సిపిఎం, సిపిఐ నాయకుల సమక్షంలో రిటర్నింగ్ అధికారి వద్ద తన నామినేషన్ దాఖలు చేశారు. పోతుగుంట నివాసం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. అక్కడ నుంచి పట్టణ నాలుగు మాడవీధుల గుండా ర్యాలీగా వెళ్లి రిటర్నింగ్ అధికారి కార్యాలయంకు చేరుకున్నారు. రాజేష్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశం అధోగతి పాలైందన్నారు. బిజెపి విధానాలతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతున్నా ప్రశ్నించలేని పరిస్థితిలో అధికార పార్టీ వైసీపీతోపాటు ప్రతిపక్ష పార్టీలైన టిడిపి, జనసేనలు ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, పోలవరం, విశాఖ రైల్వేజోన్, కడప స్టీల్, మన్నవరం, దుగ్గరాజపట్టణం సాధించుకోవాలన్నా అది కాంగ్రెస్ కే సాధ్యమని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తిలో గత పాలకులు దాచుకుని, దోచుకున్నారే తప్పా, అభివృద్ధి చేయలేదన్నారు. తనకు ఓ సారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని, మే 13వ తేదీన నియోజకవర్గ ప్రజలు హస్తం గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ బత్తెయ్య నాయుడు, సీపీఎం నేతలు అంగేరి పుల్లయ్య, గంధం మణి, పెనగడం గురవయ్య, సిపిఐ నేతలు జనమాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపిపి స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతి రూరల్ మండలం నాగూరు కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపిపి స్కూల్) వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రయివేట్ పాఠశాలకు దీటుగా విద్యార్థులు గ్రాడ్యుషన్ కోటు వేసి, సర్టిపికెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా వార్షికోత్సవాన్ని నిర్వహించిన ఆ స్కూల్ ఉపాధ్యాయులను గ్రామస్తులు అబినందించి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బి.దేవరాజులురెడ్డి, గురప్పనాయుడు, రాజేశ్వరి, గ్రామస్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కేంద్రంలో అధికారంలోకి కాంగ్రెస్ : చింతామోహన్

ప్రజాశక్తి- వెంకటగిరి: ఈ ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుందని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ జోష్యం చెప్పారు. మంగళవారం వెంకటగిరి క్రాస్‌రోడ్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి రాజస్థాన్‌లో ఎన్నికల ఉలంఘన పాల్పడ్డారన్నారు. గత 10ఏళ్ల నుండి బిజెపి ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదని విమర్శించారు. ప్రశాంతంగా ఉన్న దేశాన్ని వారి గెలుపు కోసం మతాల మధ్య చిచ్చులు పెట్టడానికి స్వయంగా నరేంద్రమోదీ రంగంలోకి దిగారన్నారు. ఇకనైన ఎన్నికల కమీషన్ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. నాయకులు చిరంజీవి, కార్యకర్తలు పాల్గొన్నారు.